# సత్యం సర్కస్ జంప్

సత్యం అనే పేరుగలవాళ్లు ప్రతీ ఇంట్లోను వుంటారు సర్వసాధారణంగా! అందులోనూ ఈ కలికాలంలో శ్రీ సత్యనారాయణమూర్తిని మించిన వేల్పు కానరాకపోవడంవల్లా, ఒకవేళ వేల్పుల్లో వేంకటేశ్వరుడు సమాన ఫాయీలో వున్నానన్నా, ప్రసాదాల్లో, సత్యనారాయణ ప్రసాదంతో తత్తుల్యమైంది ఈ జగత్తులో లేని కారణంవల్లా, ఇంటింటా ఆ పేరుగల వాళ్ళు, ఒకళ్లో ఇద్దరో ఉండకమానరు. సత్యనారాయణమూర్తి అనో, రావు యనో, శర్మ యనో, శాస్త్రి యనో ఏదోవిధమైన సత్యనారాయణ తోక గలవాళ్లు వుండితీరుతారు. ఆలా మీమీ ఇళ్ళల్లో వుండే ఏ సత్యం కాడు. ఈ సత్యం మా సత్యం! "మా" అన్నానని మా మాంవ సత్యం యని అనుకునేరు గనక, కాడు. మా కథలో సత్యం!

ఈ సత్యం తండ్రి పేరు "పత్యం" అసలా పేరే పత్యమో, అది పరిహాసపు పేరో తెలియదుగాని యందరూ సత్యాన్ని గుర్తించేటప్పుడు మాత్రం పత్యంగారి సత్యం యని గుర్తిస్తూవుంటారు. ఈ పత్యం అన్న ఆయన, ఆయన కొడుకు సత్యాన్ని మిక్కిలీ సత్యసంధుణ్ణిచేసి మ రీ లోకంలో విడిచి పెట్టాలని సంకల్పించుకున్నవాడై, రోజూ ఏదో ఆ బిడ్డడికి పని చెప్పి, ఆతని తప్పు ల స్తమానం తాను దిద్దుతూ, తన పెద్దరికం నిలబెట్టుకుంటూ వుండడం పరిపాటి,

తెల్లాఱగట్లే తా లేస్తూ "పత్యం" అన్న ఆయన, సత్యాన్ని లేపి ఏదో పద్యం "కొాఱగాని కొడుకు బుట్టిన"

అన్నది తీసికొని, వానిచేత వర్లింపించి, దానికి పద విభాగం, అర్థం. తాత్పర్యం యన్నీ పక్కమీదనే పఠింపించి, మజీ లేవ నెత్తి, ముఖం కడిగించి, బజారుకు అణా, బేడా, పరకా పావు ఇలా ఇచ్చి వానియొక్క సత్యపరాయణత్వ తత్వాన్ని నిత్యం పరీక్ష చేయడం తన ప్రజ్ఞగా చాటుకొంటూవుంటాడు.

ఓనాడు సత్యం చేతికి పత్యంగారు నాలుగు పావులా కాసులు ఇచ్చి వీశెడు పంచదార పట్టుకు రమ్మన్నారు. సత్యం ఏంచేశాడు ? నాలుగు పావలాకాసులూ తన అఫ్‌ఫారమ్‌జేబులో పడేసుకొని బాటంటే పోతూపోతూ ఎక్కడ గెంతాడో—కొంత దూరం వెళ్ళాక జేబు చూసుకున్నాడు. చూసుకుంటే ఒక పావలా కాసు జేబులో కొఱతగా కనబడింది. " అరెరే ! ఎక్కడ జారి పోయిందో పావులా ?" యని అటూ ఇటూ కాస్సేపు వెమకి, కానక, కళ్ళమ్మట నీళ్లెట్టుకుంటూ తిరిగి తండ్రిదగ్గఱకు చక్కా వచ్చి " నాన్నా ! పావులా ఎక్కడో పడిపోయింది " అన్నాడు. పత్యం " అన్నీనా ? ఒకటేనా ?" యని అడిగేడు. " ఒకటే " అన్నాడు సత్యం. " ఒరేవు ! నిజం చెప్పు " అన్నాడు పత్యం. " నిజంగా నేను " అన్నాడు సత్యం. " నీవేం కొనుక్కు తిన లేదు కదా " యని అడిగాడు పత్యం. " లేదన్నా " డు సత్యం. ఇలాగ్గా సత్యానికి పత్యంగారికి పావుగంట, ప్రశ్న జవాబు, జవాబు ప్రశ్నగా సంభాషణ జరిగాక, తండ్రి పత్యంగారు కొడుకు సత్యాన్ని " ఒరేవు ! నీవు ఏలా నడుచుకుంటూ, ఏదారిని వెళ్ళావో ఆ దారిని అదేమాదిరిగా మళ్ళీ నడువు ; చూస్తాను. ఎక్కడ గెంతావో ! తెలుస్తుంది ! ఎక్కడ పడి వుంటుందో ఆ పావులా బోధపడుతుంది. నీ పేరెంతవఱకూ సార్థకపరుస్తావో చూస్తాను " అన్నాడు పత్యం.

"గెంతలేదు! నేనెక్కడా ఏమి గెంతలేదు నాన్నా!" అని సత్యం అన్నా వొప్పుకోలేదు పత్యం. సత్యంముందు పత్యంగారు ఆ వెనక నడవసాగారు. "మఱి మూడుపావులాలే వున్నాయి నాలుగో పావులా లేదు పడడానికి" అన్నాడు సత్యం కొంతదూరం వెళ్ళి. "ఇదిగో అంటూ వేఱె మఱో పావులాకాసు తాజాగా పడేశాడు సత్యం జేబులో! పత్యం.

సత్యం సత్యంగా నడిబజారులో నడుస్తూ నడుస్తూ, అప్రయత్నంగా ఒకచోట గబుక్కున గెంతాడు. కాని పడలేపావులా కాసు ఒకటీన్నీ!

"గెంతలేదన్నావు! అసలే గెంతలేదన్నావు! గెంతు! వెధవా! ఇంకా గెంతు! పడేదాకా గెంతు! పావులా పడేదాకా గెంతు?" యని అదేతన్నడం తన్నాడు సత్యాన్ని పత్యం. "ఏమిటాకోపం?" అని బజారు జనం మూగినకొద్దీ హద్దుమీఱి ఒకటే తాడనం ఒకటే తన్నడం—సత్యానికి కడుపుబ్బి కళ్ళు వాచిపోయినాయి!

"ఏమిటండీ పత్యంగారూ! అంతకోపం కూడదండి!" అని పదిమంది పట్టుకు ప్రశ్నిస్తే "ఈ వెధవ, దారంట సర్కసు జంపులుమీద వెడితే పావులాకాసు లుంటాయా? జేబులో?" యని అడిగాడు. ప్రజలు "మీరు చూసింది! అసలు సర్కసు జంపు కానేకాదు. అసలు సర్కసు జంపు ఇందాకా మీరు లేనప్పుడు మీరు అడగనప్పుడు గెంతిందే! ఆ గెంతు మళ్ళీ మీ అబ్బాయికి రానూరాదు! మళ్ళీ పావులా పోనూపోదు! ఎందుకు శ్రమపడతారు మీరు? ఆ పిల్లణ్ణి ఎందుకు శ్రమ పెడతారు?" యని అడిగారు. పత్యం అన్నాడు: "సత్యంకోసం!

పరమపవిత్రమైన సత్యంకోసం!" అన్నాడు వొగురుస్తూ. "సత్యంకోసం అయితే మీరలా బాదనే బాదరు పిల్లాణ్ణి! సత్యం కోసం కానే కాదు" యని పత్యంగారిని అడ్డమైన చీవాట్లూ పెట్టారు అందఱూను.

సత్యం అపాళంగా వొక్క ఎగురు ఎగిరాడు, నాలుగు పావులా కాసులూకూడా ఒక్కసారి తన జేబులోంచి పడేలా: బాటనే దొర్లేలా!

"ఓరి! ఎంత "జంప్" జంపావురా! యని అందఱూ ఆశ్చర్యపోయారు. తండ్రి పత్యంగారు నిశ్చేష్టుడై చూచేడు!

.... .... .... .... ....

## అమ్మగారి రయిక

"కులాలన్నీ కలిసిపోయి తీరాలి!
పొలాలన్నీ ఉమ్మడిగా జరగాలి!
మఱి కుబేరులకు తావుల్లేవు
కోటి పడగలకు కోఱలు సున్నా!
కోటలు పేటలు కూలివారివి
ఐశ్వర్యం అనాది వాండ్లది!
కొన్నాళ్లలో 'గోల్డెన్ ఏజ్'—
కూడూ గుడ్డా కారుగెరాజ్
కొందఱి కేకా దండటికీ."

ఇలా పాట పాడుకుంటూ కేకలు వేసికొంటూ పెద్ద ప్రొసెషన్! ఇసకేస్తే రాలనంత పెద్ద ప్రొసెషన్ ఎఱ్ఱ జండాలతో చిఱ్ఱు బుఱ్ఱుమంటూ, కొడవళ్ళ గొడ్డళ్ళ గునపాల చిత్రాల 'కో' అని పిస్తూ, సాగిస్తున్నారు ఒక రెండువేల జనం.